మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

పార్లమెంట్ ఎన్నికలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలి..

వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాములను పరిశీలన : కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

గోదాములను పరిశీలిస్తున్న కలెక్టర్

వనపర్తి ప్రతినిధి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు ఈవియంల పంపిణీలతో పాటు ఓట్ల లెక్కింపుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి చిట్యాల వద్ద ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాములను పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికలకు వనపర్తి ఈవియంల పంపిణీతో పాటు వనపర్తి , గద్వాల , అలంపూర్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు సైతం ఇక్కడే నిర్వహించడం జరుగుతుందన్నారు. అందుకు అనుగుణంగా గోదాంలలో స్ట్రాంగ్ రూమ్, లెక్కింపు కు 20,24 టేబుల్ ఏర్పాటు చేసేవిధంగా పకడ్బందీగా ఏర్పాట్లు చేసి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని రోడ్లు, భవనాల అధికారులకు ఆదేశించారు. మీడియా కేంద్రంతో పాటు పోలీస్, సెక్యూరిటీ సంబంధించితగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఆర్‌అండ్‌బి కార్యనిర్వహక ఇంజనీరు దేశ్యనాయక్, సి సెక్షన్ సూపరింటెండెంట్ రమేశ్ రెడ్డి, డిఎస్ఒ శ్రీనాథ్ ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహించే అన్ని రకాల యాప్స్‌పై అవగాహన కలిగి ఉండాలి..

నాగర్‌కర్నూల్ కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: కేంద్ర ఎన్నికల సంఘం త్వరలో నిర్వహించిన ఎంపీ ఎన్నికల దృష్ట్యా అన్ని జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహించే వివిధ రకాల యాప్స్‌లను ఎలా ఉపయోగించాలో,ఎలా పనిచేస్తాయో అధికారులకు సవివరంగ వివరించారు. సమావేశంలో అధికారులకు గల అన్ని రకాల సందేహాలను కేంద్ర ఎన్నికల సంఘం నివృత్తి చేశారు.అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ త్వరలో నిర్వహించే లోకసభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అభ్యర్థులు ప్రజలను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయకుండ ఉండేందుకు కేంద్ర ఎన్నికల సంఘం తెచ్చిన అన్ని రకాల యాప్స్ గురించి అధికారులు క్షుణ్ణంగా తెలుసుకోవాలని కోరారు. కేంద్ర ఎన్నికల సంఘం వాడుకలోకి తెచ్చిన సీవిజిల్ యాప్‌ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ కుమార్ దీపక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు, జెడ్పీ సీఈఓ దేవసహాయం, డీఆర్డీఓ పీడీ ఓబులేస్, జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు..

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి

మాజీ ఎమ్మెల్యేపై ఘాటు విమర్శలు

రాజాపూర్,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : మండల కేంద్రంలో గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్, మరియమ్మ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పాల్గొన్న జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు గిరిజన నాయకులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి హైదరాబాద్‌లో వేల గజాలలో ఇల్లు ఖరీదైన కార్లు ఎలా సంపాదించాడు, భూకబ్జాలు భూదందాలు చేస్తూ రోజుకు కోటి రూపాయలు అక్రమంగా సంపాదించాడని ఘాటుగా విమర్శించారు. నేను ఆస్తులు అమ్ముకొని ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానన్నారు. అక్రమ ఇసుక బెల్టు షాపులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అక్రమాలకు ఎవరైనా పాల్పడితే కేసులు నమోదు చేయాలని అధికారులకు సూచించానన్నారు. అక్రమంగా తరలిస్తున్న ఇసుకను అధికారులు సీజ్ చేసి గవర్నమెంట్‌కు సంబంధించిన పనులకు ఉపయోగిస్తుంటే కొందరు పని కట్టుకుని నాపై బురద జల్లుతున్నారని ఎవరితోనూ ఒక్క రూపాయి కూడా తీసుకోలేదని అక్రమంగా తరలిస్తున్న ఇసుకను అధికారులు పట్టుకొని వేలం చేస్తే బిఆర్ఎస్ పార్టీ నాయకులు అధికంగా టెండర్ వేసి మరికొంత ఇసుకను దుందుభి వాగునుండి అక్రమంగా తరలిస్తుంటే పట్టుకొని వారిపై కేసులు నమోదు చేయించానన్నారు. సిరి సంపద వెంకటాద్రి లాంటి డిటిసిపి వెంచర్లలో అక్రమాలు జరిగితే మీడియా ఎందుకు రాయట్లేదని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తానని బాలానగర్ నుండి గంగాపూర్ వరకు బిటి రోడ్డుకు త్వరలోనే టెండర్లు పిలుస్తామన్నారు. బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు అభిమన్యురెడ్డి, బోగ్ బండారు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు అభిమన్యురెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించారు. సంత్ సేవాలాల్ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని రాజాపూర్ మండల కేంద్రంలో గిరిజన నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గిరిజన నాయకులు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

పత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

బిఆర్ఎస్ యువ నాయకులు చించోడ్ అభిమన్యురెడ్డి

రూ.2.32 కోట్లకు ఆమోదం..

జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి.. జడ్పీలో సర్వసభ్య సమావేశం

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : 15వ ఆర్థిక సంఘం గ్రాంట్‌ల కోసం 2 కోట్ల 32 లక్షల రూపాయలతో రూపొందించిన జిల్లా అభివృద్ధి ప్రణాళిక పై సమావేశంలో చర్చించి సభ్యులు ఆమోదించినట్లు జడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశం మందిరంలో జిల్లా ప్రజా పరిషత్ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకంరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. 15వ ఆర్థిక సంఘం గ్రాంట్ ద్వారా నిధుల ద్వారా పాఠశాలలు, ప్రభుత్వ సంస్థల్లో పారిశుద్ధ్య నిర్వహణ, అదనపు మౌలిక సదుపాయాల కల్పన పనుల నిమిత్తం ప్రతిపాదనలతో రూపొందించిన జిల్లా అభివృద్ధి ప్రణాళికపై సభ్యులకు జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి ముఖ్య కార్యనిర్వహణ అధికారి రాఘవేంద్రరావు వివరించారు. అదే విధంగా కౌకుంట్ల మండలంలో పిహెచ్‌సి భవనంకు 15 ఆర్థిక సంఘం రూ. 75 లక్షలు కేటాయింపు చేసిన తీర్మాణంపై సభ్యులు చర్చించి ఆమోదం తెలిపారు. జిల్లా అభివృద్ధి ప్రణాళికను సాఫ్ట్‌వేర్‌లో అప్‌లోడ్ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశ ఈనెల 29న నిర్వహించి వివిధ ఎజెండా అంశాలపై చర్చించనున్నట్లు ఛైర్‌పర్సన్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డిప్యూటి సిఈఓ శర్మ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న స్వర్ణసుధాకర్‌రెడ్డి

సర్వసభ్య సమావేశానికి హాజరైన సభ్యులు

కట్టుకున్న భార్య కడతేర్చిన భర్త...

-ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన హత్య ఉదంతం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 15 ప్రభాత వార్త: భార్యభర్తల మధ్య జరిగిన నగదు పంచాయతీలో భర్త కట్టుకున్న భార్యను గొడ్డలితో కర్కశంగా అతి కిరాతకంగా నరికి చంపిన ఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సీఐ కనకయ్య తెలిపిన వివరాల ప్రకారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో నివాసం ఉంటున్న శ్రీనివాసులు, ఇందిర(48)లు గత 26 ఏళ్ల క్రితం వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కుమార్తె అఖిల ఉంది. అఖిలకు సంబం ధించిన బంగారు నగలు, కొంత మేర నగదును భార్య ఇందిరకు తెలియకుండా వాడుకోవడంతో ఆదివారం ఇద్దరి మధ్య గొడవ చోటు చేసుకుంది. దీంతో కోపంతో భార్యపై గొడ్డలితో దాడి చేయ డంతో భార్య అక్కడికక్కడే మృతి చెందడంతో శ్రీనివాసులు ఇంటికి తాళం వేసి పరారయ్యాడు. అఖిల గత 3,4 రోజుల నుంచి తల్లి ఇందిరకు ఎన్ని సార్లు ఫోన్ చేసిన లిఫ్ట్ చేయకపోవడంతో అనుమానం వచ్చి ఇంటికి వచ్చి చూసేసరికి ఇందిర హత్య ఉదంతం వెలుగులోకి వచ్చినట్లు సీఐ పేర్కొన్నారు. విషయాన్ని పోలీసులకు సమాచారమందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించి సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

శ్రీనివాసులు, ఇందిర (ఫైల్)

జై శ్రీరామ్... జై శ్రీరామ్.!

మార్మోగిన రామ నామస్మరణ..

అయోధ్యకు మహబూబ్‌నగర్ నుంచి ప్రత్యేక రైలు

ప్రారంభించిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ, శాంతికుమార్, జితెందర్‌రెడ్డి

అయోధ్య ప్రత్యేక రైలును ప్రారంభిస్తున్న డికె అరుణ

మీడియాతో మాట్లాడుతున్న డికె అరుణ

అయోధ్యకు వెళ్లే భక్తులతో జితెందర్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : రామరాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ పిలుపునిచ్చారు. గురువారం మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్‌లో తమ పార్లమెంట్ పరిధి నుంచి 1400ల మంది రామ భక్తులతో అయోధ్య రామ మందిర దర్శనానికి వెళ్తున్న అస్తా స్పెషల్ ఎక్స్‌ప్రెస్ రైలును జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్, మాజీ ఎంపి జితెందర్‌రెడ్డి పాల్గొన్నారు. అనంతరం రామ భక్తులతో మాట్లాడి క్షేమంగా దర్శనం చేసుకొని రావాలని సూచించారు.

హోరెత్తిన జై శ్రీరామ్ నినాదాలు...

అయోధ్య దర్శనానికి వెళ్తున్న అస్తా ఎక్స్‌ప్రెస్ ట్రైన్‌ను బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ ప్రారంభించిన సందర్భంగా మహబూబ్‌నగర్ రైల్వే స్టేషన్ పరిసరాల్లో జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగాయి.

భక్తుల కోసం భోజనం పాకెట్స్ పంపిణీ...

మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధి నుంచి అయోధ్యకు వెళ్తున్న రామ భక్తులకు భోజనం ప్యాకెట్ ఏర్పాటు చేశారు డికె అరుణ. అయోధ్య రామయ్య దర్శనం కోసం వెళ్తున్న వారికోసం తన వంతుగా ఈ ఏర్పాట్లు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం డికె అరుణ మాట్లాడుతూ అయోధ్యలో రామ మందిర నిర్మాణంతో దేశంలోని లక్షలాది మంది రామ భక్తుల చిరకాల కల నెరవేరిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి మరో రెండు రైళ్లు ఏర్పాటు చేసేలా కృషి చేస్తానన్నారు. రామభక్తులు సంతోషంగా దర్శనం చేసుకుని తిరిగొచ్చేలా ట్రైన్స్‌లో భోజనం, వసతి ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతి కంపార్టుమెంట్‌కు ఒక ఇంఛార్జిని కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటి సభ్యురాలు పద్మజారెడ్డి, రాష్ట్ర నాయకుడు ఎపి మిథున్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు పి. శ్రీనివాస్‌రెడ్డి, నియోజకవర్గ నాయకురాలు బాలాత్రిపుర సుందరి, యువమోర్చా అధ్యక్షుడు కిరణ్‌కుమార్‌రెడ్డి, మహిళామోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాహితీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తండాలను రెవెన్యూ గ్రామాలుగా మారుస్తాం..

మానవ జాతికి ఆదర్శప్రాయుడు సేవాలాల్

మహనీయుడి అడుగు జాడల్లో నడుద్దాం

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : బంజారా జాతికే కాదు యావత్తు మానవ జాతికి ఆదర్శప్రాయుడు సద్గురువు సేవాలాల్ మహరాజ్ అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సద్గురువు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలోని సద్గురువు సేవాలాల్ మహరాజ్ ఆలయంలో జరిగిన మహాభోగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ గిరిజన లంబాడాల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ సద్గురువు సేవాలాల్ మహరాజ్ జయంతిని అధికారికంగా ప్రకటించి నిర్వహించడం ఆదివాసి గిరిజన లంబాడల ఆత్మగౌరవాన్ని పెంపొందించడమే అని అన్నారు. ఎన్నోకోట్ల మంది లంబాడ భాష మాట్లాడేవారు ఉన్నారు కానీ, లంబాడి భాషలో లిపి లేకపోవడం వల్ల మనబిడ్డలు మాతృభాషలో చదువుకోవడం లేదు అని ఆయన చెప్పారు. మాతృభాషలో చదువుట వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని ఆయన చెప్పారు. వీలైనంత త్వరలో లంబాడి భాషలో లిపిని ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు అందరూ కమిటీ వేసుకొని కార్యాచరణ రూపొందించుకొని మాకు వివరాలు అందిస్తే ముఖ్యమంత్రితో వీలైనంత త్వరగా లంబాడీ లిపిని అమలు చేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. లంబాడీ తండాలు గ్రామ పంచాయతీలుగా మారిన రెవెన్యూ గ్రామాలుగా మారలేదని, త్వరలో తండాలు రెవెన్యూ గ్రామాలుగా మారుస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆదివాసీ గిరిజన లంబాడ జాతిని జాగృతం చేసి వారి అభ్యున్నతికి కృషి చేసిన శ్రీశ్రీశ్రీ సద్గురువు సేవాలాల్ మహారాజ్ లాంటి మహనీయుని చరిత్రను మనభావి తరాలకు చాటిచెప్పాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన చెప్పారు. 285 సంవత్సరాలం క్రితం పుట్టిన సద్గురువు సేవాలాల్ మహరాజ్ అహింసా మార్గంలో మానవజాతిని నడిపించాలని అనుక్షణం తపించే వారని, మూగ జీవాల బలిని వ్యతిరేకించారని, ఎన్నో కష్ట నష్టాలను కూడా ఎదిరించి, చివరకు తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అర్పించేందుకు సిద్ధపడ్డ మహనీయుని అడుగుజాడల్లో మనందరం కలిసి నడవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సేవాలాల్ మహరాజ్ కమిటి సభ్యులు ఘనంగా ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవిగుగులోత్, మహబూబ్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, ఎస్టీసెల్ ఉపాధ్యక్షుడు రాథోడ్ శేఖర్ నాయక్, సేవాలాల్ మహారాజ్ ,కమిటి సభ్యులు మోహన్‌లాల్, ముడావత్ రమేష్ నాయక్, ఎం. రుక్మిణి, రవిరాథోడ్, దేవరాం పవార్, బాలాజీరంగ, సత్యంనాయక్, బాలు మహేంద్ర, లక్ష్మణ్ నాయక్, రాంనాయక్, ప్రతాప్‌నాయక్, వెంకటేష్, కిషన్ రాథోడ్, శరమాజీ జడ్పీటిసి కె. శేఖర్‌నాయక్, జిల్లా ఎస్టీసెల్ ఛైర్మన్ లింగంనాయక్, తులసిరాంనాయక్, జిల్లా గోర్సేవా అధ్యక్షుడు ఛత్రపతినాయక్, నాయకులు కిషన్‌నాయక్, రామునాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

సంత్‌సేవాలాల్ బంజారా జాతిలో వెలుగు తెచ్చిన విప్లవ జ్యోతి..

జడ్పీ చైర్మన్ సరిత తిరుపతయ్య

సంత్ సేవాలాల్ జయంతి సభలో మాట్లాడుతున్న జడ్పిచైర్మన్ సరిత తిరుపతయ్య .భోగి బండార్‌లో పాల్గొన్న చైర్మన్ , గిరిజనులు

గద్వాల్,ఫిబ్రవరి15 ప్రభాతవార్త: బంజారా జాతిని చీకటి నుంచి వెలుగులోకి తీసుకొచ్చిన ఒక విప్లవ చైతన్య మూర్తి, గిరిజనులకు ఆదర్శప్రాయుడు సద్గురు దేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మిక వేత్త శ్రీ సంత్‌సేవాలాల్ మహారాజ్ అని జడ్పీ చైర్మన్ సరిత అన్నారు.గురువారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో శ్రీశ్రీశ్రీ సంత్‌సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాల సందర్భంగా భోగిబండార్ కార్యక్రమంలో పాల్గొన్న జడ్పీచైర్మన్ సరిత ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం సంత్ సేవాలాల్ చూపించిన మార్గం ఆదర్శనీయమన్నారు. సేవాలాల్ మహారాజ్ తన బోధనల వల్ల బంజారా జాతి పురోగమించడానికి కృషి ఎంతో చేశారని,వారి అభివృద్ధికి,తండాల నిర్మాణానికి సేవాలాల్ తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని ఆయన సేవలను కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా వారి జయంతి ఉత్సవాలను నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. విద్య ద్వారా జీవితాలు బాగుపడతాయని తండాలలో ఉన్న పిల్లలందరూ బడికి వెళ్లాలని, బాల్య వివాహాలు చేయరాదన్నారు. గిరిజన కమిటీ హాల్ కొరకు అధికారుల దృష్టికి తీసుకెళ్తానని తన వంతు కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ చంద్రకళ, గిరిజన ఉద్యోగ ఉపాధ్యాయులు, వివిధ తండాల ప్రజలు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ జీవితం ఆదర్శం..!!

- సమాజోద్ధారకుడు సేవాలాల్ మహారాజ్..

- భూత్పూర్‌లో సేవాలాల్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే జీఎంఆర్..

భూత్పూర్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త : గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం మనందరికి ఆదర్శమని, సమాజోద్ధారకుడిగా,గిరిజనుల ఆరాధ్యదైవంగా సంత్ సేవాలాల్ అందరి మనసులో చిరస్థాయిగా నిలిచి ఉంటాడని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) స్పష్టం చేశారు.గురువారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో అధికారికంగా నిర్వహించిన సంత్ సేవాలాల్ 285వ జయంతి వేడుకలకు జీఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరై సంత్ సేవాలాల్ చిత్ర పటానఇకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ గిరిజనులద్దేశించి ప్రసంగించారు.సత్యం,అహింస,సన్మాన బోదనల ద్వారా గిరిజన సమాజాన్ని మేల్కొల్పిన మహాయోగి సంత్ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు.అందరూ సేవాలాల్ చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

మహాయోగి పుంగవుడు సేవాలాల్ :

భూత్పూర్ ఎంపిపి చైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డి

సమాజ క్షేమం కోరి సమాజాన్ని మేల్కొలిపే దిశగా సంత్ సేవాలాల్ అడుగేశారని వేడుకల్లో పాల్గొన్న భూత్పూర్ ఎంపిపి చైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డి అన్నారు.సేవాలాల్ చూపిన మార్గంలో మంనదరం పయనించాలని కోరారు.గిరిజన సమాజం కోసం ఆహర్నిశలు శ్రమించిన మహాయోగి పుంగవుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు.

సేవాలాల్ జయంతి రోజున సెలవు ప్రకటించడం ముదావాహం :

-సేవాలాల్ జయంతి వేడుకల అధికారిక ఇంచార్జి,ట్రైబల్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సనాతన బాలస్వామి

గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ జయంతిని గత ప్రభుత్వం ఏటా ఫిబ్రవరి 15న అధికారికంగా నిర్వహించిందని,రాష్ట్రంలో అధికారం చేపట్టిన సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సేవాలాల్ జయంతి రోజున సెలవు దినంగా ప్రకటించడం హర్షించదగ్గ అంశమని కార్యక్రమంలో పాల్గొన్న జయంతి వేడుకల అధికారిక ఇంచార్జి,ట్రైబల్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సనాతన బాలస్వామి అన్నారు.సంత్ సేవాలాల్ జీవితం మనందరికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.

భూత్పూర్‌లో సంత్ సేవాలాల్ విగ్రహ ఏర్పాటుకు కృషి :

-పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్

సమాజ సుధారకుడైన సంత్ సేవాలాల్ మనందరి మనస్సులో చిరస్థాయిగా నిలిచేటట్టు భూత్పూర్ పట్టణ కేంద్రంలో సంత్ సేవాలాల్ నిలువెత్తు విగ్రహం ఏర్పాటుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, అందుకోసం కాంగ్రెస్ నాయకులు పూర్తి సహకారమందిస్తారని వేడుకలకు హాజరైన భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్ గౌడ్ స్పష్టం చేశారు.ఇంకా ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డితో పాటు గిరిజన నాయకులు రాము రాథోడ్,లాలునాయక్,హరియా నాయక్,గోపాల్‌నాయక్ తది తరులు ప్రసంగించగా,ప్రభుత్వం తరఫున తహసిల్దార్ రాజు,ఎంపి డిఓ మున్సి బేగం,మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డి,మేనేజర్ అశోక్‌రెడ్డితో పాటు నాయకులు లిక్కి విజయ్‌గౌడ్,పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కెండ్యాల పద్మ,గడ్డం యాదయ్య,అంజనేయులు నాయక్, గోపాల్ నాయక్,తరు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్‌లో నిర్వహించిన బంజారా ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్,సీడబ్లుసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి

సేవాలాల్ జయంతి వేడుకల్లో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్)

ఇరువురికి జీవిత ఖైదు..!!

- అత్యాచార నిందితుడు,ప్రోత్సాహించిన యువతి కన్నతల్లికి యావజ్జీవ శిక్ష..

- భూత్పూర్‌లో ఆలస్యంగా వెలుగుచూసిన కసాయి తల్లి ఉదంతం..

భూత్పూర్,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త : భూత్పూర్ మున్సిపల్ పరిధిలోని మూడో వార్డుకు చెందిన ఓ మహిళ ఓ యువకుడిని ప్రోత్సాహించి తన సొంత కూతుర్నే అత్యాచారానికి గురిచేసిన ఉదంతమొకటి ఆలస్యంగా వెలుగుచూసింది.కూతుర్ని ఇష్టపడే ఓ యువకుడిని పరోక్షంగా ప్రోత్సాహించి కనిపెంచిన కన్నకూతుర్నే అత్యాచారానికి ఉసికొల్పిన ఓ కసాయితల్లి నిర్వాహకం సభ్యసమాజం తలదించుకునేలా చేసిన ఈ సంఘటన ఆ కన్నతల్లిని చీత్కరించుకునేలా చేసింది.భూత్పూర్ సీఐ ఆఫ్ పోలీస్ రామకృష్ణ బుధవారం సాయంత్రం ఈ సంఘటన వివరాల్ని మీడియా ముందు వివరించారు.గోప్లాపూర్‌కు చెందిన అమృతమ్మ గత కొన్నేళ్లుగా భూత్పూర్ పట్టణంలోనే ఉంటూ టైలరింగ్ చేస్తుండేది.ఈమెకు పెళ్లీడుకొచ్చిన కూతురు ఉంది.గత కొంత కాలంగా అమిస్తాపూర్‌కు చెందిన వి శ్రీనివాస్ అనే యువకుడు టైలర్ కూతురుపై మోజుపడి వెంట పట్టాడు.కూతురుకు ఇష్టం లేకపోయినా తల్లి బలవంతంగా కూతురిని అతడి వద్దకు పంపేది.ఇష్టంలేని సదరు కూతురు పలుమార్లు తిరస్కరించింది.అయితే సదరు యువకుడు మోసం చేసి యువతిపై అత్యాచారానికి పాల్పడగా అసహ్యాహించుకున్న సదరు యువతి పీఎస్‌లో తన తల్లి అమృతమ్మ,అత్యాచార నిందుతుడు శ్రీనివాస్‌పై ఫిర్యాదు చేయగా,స్పందించిన పోలీసులు కేసు నమోదు చేసి నిందుతుల్ని మహబూబ్‌నగర్ కోర్టులో హాజరు పరచగా,కోర్టు ఇరువురు(అమృతమ్మ,శ్రీనివాస్)లకు ఫిబ్రవరి 14న యావజ్జీవ శిక్ష (జీవిత ఖైదు) విధిస్తూ తీర్పు వెలువరించింది.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: పట్టణంలో హరిజనవాడ 21వ వార్డుకు చెందిన బాలస్వామి అనారోగ్యం బాగా లేక గురువారం మృతి చెందాడు. ఈవిషయంను స్థానిక వార్డు కౌన్సిలర్ వెంకటేశ్వర్లు వనపర్తి ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా మరణించిన బాలస్వామి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ముందుగా నాయకులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ్‌చందర్, కౌన్సిలర్ బ్రహ్మం వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేశ్ సూరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్..

పేట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శివకుమార్‌రెడ్డి

కోయిల్‌కొండ,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ అని నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని శ్రీరామకొండ దివ్యక్షేత్రం దిగువ భాగాన శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి కుంభం శివకుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.గిరిజనుల సంక్షేమంకోసం రాష్ట్ర ప్రభుత్వం అధికనిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. మండల కేంద్రమైన కోయిల్‌కొండలో శ్రీ సంతు సేవాలాల్ మహరాజ్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించడం పట్ల మండలంలోని గిరిజన సోదరులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి.రవిందర్,నారాయణపేట నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ యువజన విభాగం అధ్యక్షులు రవినాయక్, జిల్లా గిరిజన నాయకుడు, విండుమూరు గ్రామ మాజీ సర్పంచ్ డి.రాజునాయక్, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ అధ్యక్షులు, అంకిళ్ల ఎంపిటిసి వి.మహెందర్ నాయక్, జిల్లా గిరిజన కాంగ్రెస్ పార్టీ ఆదివాసి ఉపాధ్యక్షులు రామునాయక్, మాజీ సర్పంచ్‌లు సందీప్, తావురియా నాయక్, గిరిజన కాంగ్రెస్ పార్టీ నాయకులు విట్టల్, పూర్యా నాయక్, కిట్టురాజు, రాఘవేందర్, శివరాం, అచల్, ఎస్.రామునాయక్, భాస్కర్, ధనరాజ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

హరితదళాలపై ఒక రోజు శిక్షణ..

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ నాగర్‌కర్నూల్ నందు ఎంపిక చేయబడిన 50 పాఠశాలల నుంచి ఒక ఉపాధ్యాయుడు మరియు ముగ్గురు విద్యార్థులకు జాతీయ హరితదళాలపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, అది నేలను, నీటిని కాలుష్యం చేసి మానువ మనుగడకే ముప్పు తెస్తుందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ మార్గాలపై తేదీ:17-02-2024 నాడు లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ నాగర్‌కర్నూల్ నందు డ్రామా మరియు మోనో యాక్షన్ పోటీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. అనంతరం పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందించారు. ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణారెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎన్జీసీ స్టేట్ కోఆర్డినేటర్ రాజశేఖర్, ఉపాధ్యాయులు సురేష్‌బాబు, రాజశేఖర్‌రావు తదితరులు ఉన్నారు.

బంజారా ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్

వెల్దండ, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:బంజారా ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, గిరిజన సంఘం మండల అధ్యక్షులు పంతులా నాయక్‌లు పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ 285వ జయంతిని పురస్కరించుకొని గిరిజనభవన్‌లో గురువారం సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో భాగంగా బోగ్ బండార్ నిర్వహించి బంజారా ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మహారాజ్ మానవాళికి దర్మమార్గాన్ని అలవాటు చేసేందుకు సంత్ సేవాలాల్ మహారాజ్ ఎంతగానో శ్రమించారన్నారు. తనదైన శైలి బోధనలతో బంజారాల మనస్సు గెలుచుకొని వారిని భాషపరంగా ఏకతాటిపైకి తీసు కొచ్చి ధర్మమార్గంలో నడిచేలా చూశారన్నారు. ప్రకృతిని, వన్య జీవులను కాపాడుకుంటూ తల్లిదండ్రులు, మహిళలను గౌరవిస్తూ జీవించాలన్నది ఆయన ప్రవచనాల్లో అత్యంత కీలకమైందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు శంకర్‌నాయక్, నాయకులు కాడూరాం, గన్య నాయక్, రవినాయక్, హన్మంత్‌నాయక్, తిరుపతినాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

లా, ఇంజనీరింగ్ కళాశాలను పీయూలో ఏర్పాటు చేయాలి : విద్యార్థి సంఘాల డిమాండ్

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : లా అండ్ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయడం కోసం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణతో కూడిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ విద్యారంగంలో అత్యంత వెనుకబాటుకు గురుతుందని పాలమూరు విశ్వవిద్యాలయాన్ని నాటి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కాని నేటికి నిధుల సమస్యలతో కొట్టుమిట్టాడుతుంది. సాధారణ కోర్సులకే అంకితం అయ్యిందని న్యాయవిద్య ఇంజనీరింగ్ విద్యను ఉమ్మడి జిల్లా విద్యార్థులకు అందించాలని మహబూబ్‌నగర్‌కు మంజూరైన ఇంజనీరింగ్ పాలమూరు యూనివర్సిటీ క్యాంపస్‌లో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ పిజి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. మన్నెమోని కృష్ణయ్య, పొలిటికల్ సైన్స్ హెచ్‌ఓడి నాగం కుమారస్వామి, అధ్యాపకులు డా. భూమయ్య, డా. విజయభాస్కర్, ఎం. గాలెన్న, రంగప్ప,పియు జెఎసి, ఎస్ఎఫ్ఐ, బిఆర్ఎస్వి, పిడిఎస్‌యు, ఎస్ఎస్‌యు, ఎంఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

ఎస్సైని కలిసిన కాంగ్రెస్ నాయకులు..

శ్రీరంగాపురం మండలం, ఫిబ్రవరి 15,ప్రభాత వార్త : మండల నూతన ఎస్సైగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్సై వెంకటేశ్వర్లుని గురువారము కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే ఇచ్చి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు,బోల్లెద్దుల రాజు,గుంటి శివ,శటమోని రాజు,రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ అధికారులకు సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ :జిల్లా ఎస్పీ

పోలీస్ అధికారులకు సిబ్బందికి వార్షిక ఫైరింగ్ ప్రాక్టీసులో ఎస్పీ రక్షిత కె మూర్తి

వనపర్తి టౌన్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి ఆదేశానుసారం పోలీసు శిక్షణలో భాగంగా తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ టెన్త్ బెటాలియాన్ పరిధిలో ఫైరింగ్ ప్రాక్టీస్ రేంజ్‌లో పోలీస్ అధికారులకు, ఎకె 47, 9ఎంఎం పిస్టల్, 9 యంయం కార్బన్, ఎస్ఎల్ఆర్, ఇన్సాస్ వెపన్స్ తో ఫైరింగ్ చేశారు. గురువారం నాడు ఫైరింగ్‌లో జిల్లా ఎస్పీ రక్షిత కేమూర్తి ఐపీఎస్ వనపర్తి జిల్లా డీఎస్పీ ఆనందరెడ్డి, వనపర్తి సిఐ నాగభూషణం, కొత్తకోట సీఐ శ్రీరత్నం, ఆత్మకూరు సిఐ శివకుమార్, ఆర్ఐ అప్పలనాయుడు, ఆర్ఐ శ్రీనివాస్ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మధుసూదన్ సిసిఎస్ ఇన్స్పెక్టర్ రవిపాల్ జిల్లాలో ఉన్న ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, ఫైరింగ్ ప్రాక్టీస్‌లో పాల్గొన్నారు. పోలీసు సిబ్బంది ఎస్ఎల్ఆర్ ఇన్సాస్‌తో ఫైర్ చేయడం జరిగింది. జిల్లా మొత్తం 426 పోలీసు సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఫైరింగ్ చేస్తున్న అధికారుల సిబ్బంది యొక్క ఫైరింగ్ విధానాన్ని జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి ఐపీఎస్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి మాట్లాడుతూ శిక్షణ ద్వారా అధికారులకు సిబ్బందికి వ్యూహాత్మక నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వడంతో పాటు వ్యూహత్మకంగా ఆలోచించడం నేర్పింపబడుతుంది. దీంతో పోలీసులు ఆత్మవిశ్వాసంతో విధులు నిర్వర్తించే వీలు కలుగుతుంది. సమీపం నుంచి ప్రత్యర్థని ఎదుర్కొవడం, ముష్కరులను నిరాయుధులను చేయడం, వ్యూహంగా మారి తలపడడం, స్కిల్ డెవలప్‌మెంట్ తదితర అంశాల గురించి పోలీసులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్‌కుమార్,ఆర్ఎస్ఐలు,వినోద్,సురేందర్,మగ్దుమ్, ఆర్మూర్‌లు, భాష శ్రీను, రాజశేఖర్‌లు ఫైరింగ్ ప్రాక్టీస్‌లో అధికారు లకు సిబ్బందికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగు సూచనలు చేస్తూ ఫైరింగ్ ప్రాక్టీస్ విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది.

గిరిజన జాతి పునర్జీవనానికి, గిరిజన జాతి ఔనత్యానికి పాటు పడిన మహనీయుడు సేవాలాల్

మాజీ మంత్రివర్యులు, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

సేవాలాల్ మహారాజు జయంతి వేడుకలలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

వనపర్తి టౌన్ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: సేవాలాల్ మహారాజు జయంతి సందర్భంగా గిరిజన సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం కోసం దిశా దశా చేసి హైందవ సంస్కృతిని పెంపోందించి మహనీయుడు సేవాలాల్ మహారాజు అని అన్నారు. గిరిజనుల మూడనమ్మకాలను పారద్రోలి చైతన్యదిశగా పయనింపజేశారని అహింస మార్గంగా సేవ కోసం గిరిజన జాతి అంకితం కావాలని ఉపదేశించిన సేవాలాల్ చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాటం చేసినందువల్ల మహారాజ్ గంజ్ అతని పేరు మీద వెలిసిందని అన్నారు. గిరిజన జాతీ సేవాలాల్ ఆశయాలు సాధించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నిరంజన్ వెంట చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మీడియా కన్వీనర్ నందిమల్ల ,అశోక్, పరంజ్యోతి, కౌన్సిలర్స్ లక్ష్మినారాయణ, బండారు కృష్ణ, పుట్టపాకాల మహేశ్, కంచెరవి, పాకనాటి కృష్ణ, నక్క రాములు, జంపన్న భాషా నాయక్, నాయకులు ప్రేమ్ నాథ్‌రెడ్డి , ఉంగ్లమ్, తిరుమల్, ఎల్ఐసి కృష్ణ, స్టార్ రహీమ్, శరవంద, గోపాల్ యాదవ్, వినోద్ తదితరులు సేవా సమితి నాయకులు, చందునాయక్, జాత్రు నాయక్, చంద్రశేఖర్ నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీజేవైఎం వనపర్తి జిల్లా అధ్యక్షుడుగా అషమొల్ల రాజశేఖర్ గౌడ్

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త : బీజేపీ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షులు డి.నారాయణ బీజేవైఎం జిల్లా అధ్యక్షులుగా ఏ.రాజశేఖర్ గౌడ్ ను నియమించి నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ సమాజానికి వెన్నెముక లాంటి యువత సమస్యల పై బీజేవైఎం ముందుండి ఉద్యమాల ద్వారా సమస్యలను పరిష్కరించే విధంగా కార్యాచరణ ఉండాలని,క్షేత్రస్థాయిలో సంస్థాగతంగా పార్టీ విస్తరణకు కృషి చేయాలని మార్గ నిర్దేశం చేశారు.బీజేవైఎం అధ్యక్షులుగా నియామకమైన ఏ.రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ హిందూ వాహిని వనపర్తి పట్టణ అధ్యక్షునిగా,జిల్లా అధ్యక్షుడిగా ఏడు సంవత్సరాలు కార్య క్షేత్రంలో పనిచేసి బిజేపిలో చేరడం జరిగిందని,ప్రస్తుతం యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి,శక్తి కేంద్రం ఇంచార్జీగా ఉన్నానని,పార్టీకి చేస్తున్న సేవలను గమనించి నాకు అప్పగించిన బాధ్యతను పార్టీ సిద్దాంతాలు ఆశయాలకు అనుగుణంగా ఎలాంటి తారతమ్య,పక్షపాత వైఖరి చూపించకుండా పార్టీ ఇచ్చిన కార్యక్రమాలను పెద్ద ఎత్తున విజయవంతం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలోనే వనపర్తి జిల్లా యువ మోర్చాను ప్రథమ స్థానంలో ఉంచేలా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని యువమోర్చా జిల్లా అధ్యక్ష బాధ్యతను అప్పగించిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు వృతి,యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు సేవేళ్ళ మహేందర్,జిల్లా అధ్యక్షులు డి.నారాయణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకట్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీశైలం మరియు సీనియర్ నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా సంతు సేవాలాల్ జయంతి

సంతు సేవాలాల్ జయంతి జరుపుకుంటున్న గిరిజనులు

కొత్తకోట,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త : కొత్తకోట మండలం వడ్డేవాట గ్రామంలో అలాగే మదనాపురం మండల పరిధిలోని రామన్ పాడు గ్రామంలో లంబడ తాండ ప్రజల ఆధ్వర్యంలో గ్రామస్తులతో వివిధ పార్టీ నాయకులతో కలిసి గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీ సంతు సేవాలాల్ 285వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ముందుగా సంతు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలవేసి వారి సేవలను కొనియాడుతూ ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా టిపిసిసి మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి ఎండి అంజద్ అలీ,కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్దాంతానికి పునాది వేసి ఆధ్యాత్మిక శక్తినీ తెలుసుకున్న మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.ఆయన జాతీ సంస్కరించడానికి ఎంత కృషి చేసి సంఘ సంస్కర్త సేవాలాల్ ధైర్య సాహసీ ఆయన బంజారాలను సంస్కరించే బోధనలు చేశారని తెలిపారు. సింగిల్ విండో డైరెక్టర్ రామ్ లాల్ నాయక్,మండల బీసీ సెల్ అధ్యక్షుడు సంధ వెంకటేష్,శ్రీను నాయక్,గోపాల్ నాయక్,త్యాగరాజు నాయక్,లింగ నాయక్,గిరిబాబు నాయక్,మన్యం నాయ క్,శివ నాయక్,శంకర నాయక్,సిద్దు నాయక్ భూపని రాజు,నక్క రాములు,తాజా మాజీ సర్పంచ్ కురుమూర్తి,టిఆర్ఎస్ నాయకుడు మండల రాములు,లక్ష్మణ్ నాయక్,ఓసరాం నాయక్,మేస్త్రి కురుమన్న,వాకిటి రామకృష్ణ,నందు నాయక్,చిత్యా నాయక్,ఖలీలు,సురేష్ నాయక్, గోవిందు నాయక్,మహేష్ నాయక్,రాజు నాయక్,ఎండి సాజిద్ అలీ,నరేష్ గౌడ్ , తెలుగు ఆంజనేయులు,సాయిరాం,శశి కుమార్ పాల్గొన్నారు.

నేడు జరిగే గ్రామీణ బంధు,కార్మికుల సమ్మె జయప్రదం చేయండి..

సిపిఎం మండల కార్యదర్శి బాల్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న కార్యదర్శి బాల్ రెడ్డి

వీపనగండ్ల,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త : నేడు జరిగే గ్రామీణ బంధును ప్రజలు జయప్రదం చేయాలని సిపిఎం మండల సమావేశం సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి కోరారు.ఈ సందర్భంగా గురువారం నాడు ఆ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా రేపు 16న జరిగే కార్మికుల సమ్మె గ్రామీణ బంధువులు జయపద్రం చేయాలని,మండల ప్రజలకు,వ్యాపారస్తులకు వారు పిలుపునిచ్చారు.గత పది సంవత్సరాలుగా కేంద్ర బిజెపి ప్రభుత్వం దేశంలో అనుసరిస్తున్న ఆర్థిక మతతత్వ విధానాల ఫలితంగా ప్రజల జీవనాధాయం పడిపోయి పేదల సంఖ్య పెరుగుతుందన్నారు.చారిత్రాత్మకమైన రైతంగా పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరించిరాతపూర్వకంగా హామీలు ఇవ్వడం జరిగింది.వాటిని వెంటనే అమలు చేయాలని గత మూడు రోజుల నుండి ఢిల్లీ సరిహద్దుల్లో రైతంగం పెద్ద ఎత్తున పోరాటం చేస్తుంది.రైతుల పై బాస్పు వాయువు,లాటే చార్జీలు చేస్తున్నారు.దీనిని మనందరం ఖండిస్తూ రేపు జరిగే భారత్ బంధు,కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని రైతులు,కార్మికులు,కూలీలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణయ్య,మహబూబ్ బాషా,మురళి,ఆర్ మౌలాలి,మండల నాయకులు ఈశ్వర్,ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన గురుకుల విద్యార్థులు

అభినందించిన కళాశాల ప్రిన్సిపాల్ సుమతి

విద్యార్థులు అనిల్, రామకృష్ణ

బిజినపల్లి,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించిన జేఈఈ మెయిన్స్ పరీక్షలో ర్యాంకులు సాధించారు. అనిల్ 70.54 రామకృష్ణ 62.36 ఉత్తమ ర్యాంకులు సాధించి తమ సత్తా చాటారు. పేదింటి విద్యా కుసుమాలు ప్రైవేట్‌కి ధీటుగా ర్యాంకులు సాధించడం పట్ల విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ సుమతి అభినందించారు. జేఈఈ మెయిన్స్ పరీక్షలలో బిజినేపల్లి సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు ఐఐటి అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సుమతి మాట్లాడుతూ గురుకుల విద్యాలయాల్లో చదువుతున్న తమ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న వసతులు ఉపయోగించుకుని గొప్ప విజయాలు సాధించినట్లు తెలిపారు. జేఈఈలో మంచి ఫలితాలు సాధించడంలో విద్యార్థులకు కృషి, పట్టుదల ఎంతో ఉందన్నారు. తమ అధ్యాపకులచొవరతో బిజినేపల్లి గురుకులపాఠశాలలకు జిల్లాస్థాయిలో మంచిపేరు గడించిందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని మెరుగైన ఫలితాలు సాధిస్తామని విద్యార్థులకు తగు సహకారం తప్పకుండా ఉంటుందన్నారు.చదువుకు పేదరికం అడ్డుకాదన్నారు.విజయం సాధించిన విద్యార్థులే ఇందుకు నిదర్శనం అన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయ, అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్య బాధితులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

కొత్తకోట,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త : కొత్తకోట మండల కేంద్రంలో అనారోగ్యంతో బాధపడుతున్న సంకీరెడ్డి పల్లి గ్రామ ఎంపిటిసి రంగారెడ్డిని అలాగే మాజీ సీడీసీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి భార్య అనారోగ్యంతో బాధపడుతున్నారు.విషయం తెలుసుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే పట్టణ కేంద్రంలో పలు వివాహాలకు హాజరై వధువరులను ఆశీర్వదించారు.3 ఏ కార్యక్రమంలో బియార్యేస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్..!!

కరివెనలో సిసి రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన

పాతమొల్గరలో సీసీ రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపనలు

భూత్పూర్,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త : దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్) భూత్పూర్ ఎంపిపి చైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డితో కలిసి గురువారం భూత్పూర్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.కరివెన, చౌలతండా,మద్ది గట్ల,పాతమొల్గర,పాతమొల్గర,కొత్తమొల్గరలలో పలు శంకుస్థాపనలు చేశారు. కరివెన,కొత్త,పాతమొల్గరలలో ఎమ్మెల్యే జీఎంఆర్ సీసీ రోడ్ల శంకుస్థాపనలకు శ్రీకారం చుట్టారు.ఎమ్మెల్యే వెంట తహసిల్దార్ రాజు,ఎంపిడిఓ మున్నిబేగంలతో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

మద్దిగట్లలో ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డితో కలిసి సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న జీఎంఆర్

హోంగార్డులు కానిస్టేబుల్స్‌గా ఎంపికైనందుకు ఎస్పీ చేతుల మీదుగా ఘన సన్మానం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:నాగర్‌కర్నూల్ జిల్లాలో వివిధ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్నటువంటి నలుగురు హోంగార్డులు ఇటీవల నిర్వహించిన కానిస్టేబుల్ రిక్రూట్మెంట్‌లో కానిస్టేబుల్స్‌గా గోపినాయక్,దేవేందర్,శ్రీనివాస్,పాండులు ఎంపికయ్యారు.హోంగార్డులుగా ఉంటూ కాని స్టేబుల్స్‌గా ఎంపిక కావడంతో గురువారం జిల్లాఎస్పీ గైక్వాడ

ఎంపీడీవో బాధ్యతలు చేపట్టిన శంకర్

గోపాలపేట,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త: గోపాలపేట మండల కేంద్రానికి నూతన ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన ఎం శంకర్ గత సంవత్సరం నుండి రెగ్యులర్ ఎంపీడీవో లేకపోవడంతో ఇంచార్జ్ ఎంపీడీవో గా ఎంపీ ఓ ఉసేనప్ప,ప్రజలకు సేవలు అందించారు.కాగా గురువారం నాగర్ కర్నూల్ జిల్లా నుండి గోపాలపేట మండల పరిషత్ కార్యాలయానికి బదిలీ అయిన ఎం శంకర్ నూతన బాధ్యతలను చేపట్టారు.ఈ సందర్భంగా మండల పరిషత్ బృందం వారిని స్వాగతించి పుష్పగుచ్చం సార్ వాళ్ళతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా నూతన బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో.శంకర్ మాట్లాడారు ప్రజలకు అందరు బాటలో ఉండి ప్రజల సమస్యలను ఎప్పటి కప్పుడే పరిష్కరిస్తానని చెప్పారు.ముఖ్యంగా ఐదేళ్ల పాలనలో గ్రామాలలో ప్రజలకు తాగునీరు పారిశుద్ధ్యం వీధిలైట్లు మురుగు కాలువలు అంతంత మాత్రమే జరిగాయని చాలా సమస్యలు తిష్ట వేసి ఉన్నాయని పత్రికల్లో చదివానని తెలిపారు.మండల కేంద్రంలోని పలు వీధుల్లో తమ బృందంతో పర్యటించి ప్రజలకు ఏ సమస్యలు లేకుండా చూస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ బృందం తదితరులు ఉన్నారు.

భారత్ బంద్‌ను విజయవంతం చేయండి

చిన్నచింతకుంట,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నాలుగు నల్ల చట్టాలను వెనక్కి తీసుకొని యధాతథంగా పాత రాజ్యాంగ పరిధిలోని చట్టాలను అమలు చేయుటకై పలు కార్మిక సంఘాలు ఇచ్చిన భారత్ బంద్‌ను సంపూర్ణంగా విజయవంతం చేయాలని తెలంగాణ కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా కార్యదర్శి పి.యాదగిరి తెలిపారు. గురువారం మండల కేంద్రంలో కార్మికులతో కలిసి బీడీ ఫ్యాక్టరీ యాజమాన్యాలకు సమ్మె నోటీసులను అందజేశారు. భారత్ బంద్‌కు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీడీ కార్మికులు వెంకటన్న, రాజు, రాము, బాబు, నర్సింహ, వనజ, ఎస్తేర, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

కల్వకుర్తి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శివరాం మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మార్గదర్శకంలో ప్రతి ఒక్కరు నడవాలని, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డాక్టర్ యశోధభాయి, గిరిజన ఉపాధ్యాయ సంఘం సభ్యులు శ్రీను, శంకర్, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

నాగర్‌కర్నూల్ జిల్లా నూతన రవాణాధికారిగా నవీన్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి15 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా రవాణాశాఖ అధికారిగా నవీన్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన గురువారం ఆర్డీఏ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. నారాయణపేట జిల్లా నుంచి ఆయన నాగర్‌కర్నూల్ జిల్లాకు బదిలీపై వచ్చారు. ప్రస్తుతం నాగర్ కర్నూల్ జిల్లా డీటీఓగా పనిచేస్తున్న ఎర్రిస్వామి సికింద్రాబాద్ డివిజన్ పరిధి రవాణా శాఖఅధికారిగా బదిలీపై వెళ్లారు. బదిలీపై వెళ్తున్న డీటీఓ ఎర్రిస్వామిని కార్యాయల సిబ్బంది ఘనంగా సన్మానించారు.

విద్యుత్‌ఘాతానికి గురై వ్యక్తి మృతి

రేవల్లి ఫిబ్రవరి15 ప్రభాతవార్త: మండలంలోని రేవల్లి తలుపునూరు గ్రామాల మధ్యలో గల 220 కెవి విద్యుత్ లైన్ తాకి జార్ఖండ్ వాసుడు హీరోలాల్ తూరి (28) అనే వ్యక్తి మరణించినట్లు ఎస్సై తిరుపతి రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం బుధవారం సాయంత్రం దాదాపు 7 గంటల సమయంలో హీరోలాల్220కెవి లైన్‌పైన ఓపిజి వైర్ ఇన్స్టాల్ చేస్తుండగా అనుకోకుండా ప్రమాదవశాత్తు తాగు తీసే క్రమంలో తన కుడిచేతిని 220 కెవి లైన్ ఇండక్షన్ జోన్ లోకి వెళ్లడం వల్ల విద్యుత్ ఘాతానికి గురై కాలే అక్కడికక్కడే మరణించాడు. హరిలాల్ వరుసకు తమ్ముడు అయిన కరణ్‌తూరి గురువారం మండల పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అతని ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసిపోస్టుమార్టంకు మృతదేహాన్నిపంపామనిఅనంతరం మృత దేహాన్ని అతని బంధువులకు అప్పగించినట్లు ఎస్సై తిరుపతిరెడ్డి తెలిపారు.

గురుకుల పాఠశాలల లైబ్రరియన్‌గా అయిజవాసి ఎంపిక

అయిజ ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: అయిజ పట్టణానికి చెందిన వాబనగిరి ప్రేమ్ కుమార్ గత సంవత్సరం ఆగస్టులో నిర్వహించిన గురుకుల బోర్డు నిర్వహించిన పరీక్షలో ప్రతిభ కనబరచి గురుకులాల్లో పాఠశాల లైబ్రేరియన్ ఉద్యోగం పొందారు. ఇందుకు సంబంధించి గురువారం లైబ్రరీ సొసైటీ అధికారులచే ఆర్డర్ కాపీని అందుకున్నారు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన ప్రేమ్ కుమార్ విద్యాభ్యాసం ఒకటవ తరగతి పదవతరగతి వరకు అయిజలో ఇంటర్ నుంచి ఎంబీఏ వరకు గద్వాలలోనే కొనసాగింది. అలాగే బి.ఎల్ఐఎస్సి, ఎంఎల్ఐ ఎస్సీ ను హైదరాబాద్‌లో అభ్యసించారు. గురుకుల డిగ్రీ కాలేజిలోపొరుగు సేవల పద్ధతిన జూనియర్ అసిస్టెంట్ గా దాదాపు ఆరు సంవత్సరాలు పనిచేసి రాజీనామా చేసి హైదరాబాదులో కోచింగ్ తీసుకుని ఉద్యోగం సంపాదించారు. చదువును కష్టంగా కాకుండా ఇష్టపడి చదవాలని అన్నారు. ఇంత తొందర ఉద్యోగాలు ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి గురుకుల బోర్డుకి కృతజ్ఞతలు తెలియజేశారు.

శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు

వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి15,ప్రభాతవార్త: బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సద్గురు సేవాలల్ మహారాజ్ చూపిన సన్మార్గం ప్రతి ఒక్కరికీ ఆచరణీయం కావాలని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు.గురువారం సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.వనపర్తి జిల్లాలోని నాగవరం వద్ద గిరిజన భవన్ లో ఏర్పాటు చేసిన భోగ్ భండార్ కార్యక్రమానికి స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి,అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి,జిల్లా కలెక్టర్ కు బంజారా సంఘ నాయకులు,పెద్దలు గిరిజన సాంప్రదాయ పాగిడినీ తలకు చుట్టి సాదరంగా ఆహ్వానించారు.సంత్ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేయడమే కాకుండా అక్కడ ఏర్పాటు చేసిన భోగ్ భండార్ (యజ్ఞం+హోమం) కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులుతూడి మేఘారెడ్డి మాట్లాడుతూగిరిజనులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్,జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శ్రీనివాస్,గిరిజన ఉద్యోగ సంఘాలనాయకులు,గిరిజననాయకులుమహిళలుపెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

బాలానగర్,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: బాలానగర్ మండల కేంద్రంలోని పెద్దయపల్లి చౌరస్తాలో గల గిరిజన బిడ్డల ఆరాధ్యదైవం శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతకుమార్‌సేవాలాల్ మహరాజ్‌ను దర్శించుకొని, ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్‌రెడ్డి,గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యనాయక్, బిజె వైఎం మండల అధ్యక్షుడు సభావత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బిజినేపల్లి,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: బంజారాల హక్కులతో పాటు ధర్మం, గో సంరక్షణ, సమాజాభివృద్ధికి పాటుపడిన సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్‌ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని, ఆయన బాటలో పయనించాలని గోవిందనాయక్ పిలుపునిచ్చారు. మండలంలోని లట్టుపల్లి, గంగారం పట్టెం పరిధిలోని గిరిజన తండాల్లో బంజరాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహరాజ్ 285వ జయంత్యుత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాన్యనాయక్, లక్ష్మణ్‌నాయక్, దేవుల పుల్యా, తరుపతి, చందులాల్, గోపాల్, రాము, అమర్‌నాయక్ పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి15 ప్రభాతవార్త: పాలమూరు యూనివర్సిటీలో పరిపాలన భవనంలో సంతు సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ఉపకులపతి లక్ష్మీకాంత్ హాజరై, నివాళులర్పించి సేవాలాల్ మహరాజ్ బంజారాలకే కాదు యావత్ ప్రపంచానికి అహింస, మద్యపాన నిషేధం మానుకోవాలని జాగృతం చేశారని, హిందూ ధర్మాన్ని ఆచరించి, హిందూధర్మం యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పారని, ఆయన బోధనలు విశ్వజనీతం అని గొప్ప ఆదర్శప్రాయుడని అన్నారు. కార్యక్రమంలో ఓఎస్‌డి టు విసి డా. మధుసూదన్‌రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ రవిందర్, డా. పుష్పలత, సూర్య భరత్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న డిఎస్‌పికి ఘన సన్మానం

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త: వనపర్తి జిల్లా బదిలీపై వెళ్తున్న డి.ఎస్.పి కి వనపర్తి గాంధీచౌక్ లో ప్రముఖ డాక్టర్ అయినా విశ్వేశ్వరరెడ్డి ఘనంగా సన్మానం చేయడం జరిగింది.డీఎస్పీ వనపర్తి జిల్లాలో విధులు చాలా చక్కగా చేయడం జరిగింది అన్ని డాక్టర్ కొనియాడారు.

నేటినుంచి ఘనంగా శ్రీచెన్నకేశస్వామి బ్రహ్మోత్సవాలు

విద్యుద్దీపాలతో ఆలయాన్ని సుందరంగా అలంకరించిన దృశ్యం

అడ్డాకుల,ఫిబ్రవరి15 ప్రభాతవార్త: అడ్డాకుల మండలం రాచాల గ్రామంలో శ్రీచెన్నకేశవస్వామి భక్తుల కోరికలు తీర్చే ఆపద మొక్కుల వాడిగా కొలిచిన కొంగు బంగారంగా ప్రసిద్ధి చెందిన శ్రీ చెన్నకేశవ స్వామి జనావళికి పవిత్ర దేవాలయంగా బాసిల్లుతూ గోవింద నామ స్మరణతో విలసిల్లుచున్నది. స్వస్తి శ్రీ శోభకృత్ నామ సంవత్సరం మాఘ శుక్ల రథసప్తమి నేడు శుక్రవారం ఉదయం 11 గం.ల నుండి ప్రారంభమై ఐదు రోజుల పాటు ఉత్సవాలు ఘనంగా కొనసాగుతాయని ఆలయ నిర్వాహకులు ఇప్పటికే భక్తులకు అన్నిఏర్పాట్లు పూర్తిచేశారు. ఆలయాన్ని సుందరంగా వైభవంగా ముస్తాబు చేశారు. ప్రతి ఏటా అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహిస్తారు. దాదాపుగా 200లకు పైగా చరిత్ర కలిగిన ఈఆలయానికి భక్తులు మండలం నుంచి కాకుండా జిల్లా వ్యాప్తంగా భక్తులు తరలిరానున్నారు.స్థల పురాణం.... రాచాల చెందిన గౌని వంశస్థులు పెద్ద పుల్లారెడ్డి, చిన్న పుల్లారెడ్డి అనే రైతులు ఎద్దుల బండ్లతో రెండు శతాబ్దాలకు పూర్వం ఇంటి నిర్మాణం కోసం కర్రలు తేవడానికి శ్రీశైలం అడవికి వెళ్లారు. తిరుగు ప్రయాణం చేయడానికి సిద్ధమవుతుండగా వారి ఎద్దుల కనబడటం లేదు వారి ఎద్దులను వెతికి వెతికి అలసిపోయి ఓ చెట్టు కింద పడిపోతారు. ఇంతలో ఆకాశవాణి ఒక దేవదూతలాగా వచ్చి తట్టిలేపి నైనల్లారా కొద్ది దూరంలో శ్రీ చెన్నకేశవస్వామి విగ్రహం ఉందని దానిని గ్రామానికి తీసుకెళ్లమని సూచించింది. వారి బండి ఇరుసు ఎక్కడ విరుగుతుందో అక్కడ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట చేయాలని సూచించగా గ్రామ శివారులో ఆ మేరకు రైతులు స్వామివారి విగ్రహము ప్రతిష్టించారు. నాటి నుంచి నేటివరకు శ్రీ చెన్నకేశవస్వామి వారు భక్తులకు కొంగు బంగారంగా రాచాలలో విరాజిల్లుతున్నారు.

ఉత్సవాలు ఇలా: 16న స్వామివారి కళ్యాణ రథోత్సవం (తేరు), 17న స్వామివారి ఉద్దాల ఉత్సవం,18న శకటోత్సవం, తీర్థావళి, సాంస్కృతిక కార్యక్రమం, 19న ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించనున్నారు. మొదటి బహుమతి రూ.60వేలు, రెండవ బహుమతి రూ.50 వేలు, మూడవ బహుమతి రూ.40 వేలు, నాలుగో బహుమతి రూ.30 వేలు ఐదవ బహుమతి రూ. 20 వేలు అందించ నున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా జాతర మైదా నంలో తెలిపారు. ఇదే విధంగా జాతర మైదానంలో ఈనెల 17,18న గ్రామానికి చెందిన బోయపల్లి దేవమ్మ వెంకటయ్యల కుమారుడు ఆలయ్య స్మారకార్థ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కబడ్డి పోటీలు నిర్వహించనున్నారు. ఆసక్తి కలిగిన వారు 9704831682కు ఫోన్‌చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. మొదటి బహుమతి 20 వేలు, రెండవ బహుమతి రూ.15 వేలు, మూడవ బహుమతి 8వేలు, నాలుగో బహుమతి 4 వేలు అందించనున్నట్లు ఆలయ నిర్వాహకులు, మాజీ సర్పంచ్ పాశం తిరుపతయ్య, గౌని చెన్నారెడ్డి తదితరులు తెలిపారు.

రథోత్సవానికి సిద్ధం చేస్తున్న రథం

గ్రామాల పారిశుద్ధ్య పనులే ప్రధాన లక్ష్యం

● ఎంపిడిఓ లక్ష్మణరావు

ఉప్పునుంతల,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: గ్రామాల పారిశుద్ధ్య పనులే ప్రధాన లక్ష్యంగా పని చేయాలని ఉప్పునుంతల మండల అభివృద్ధి అధికారి, గ్రామ ప్రత్యేక అధికారి లక్ష్మణ్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో పంచాయతీ కార్యదర్శి రాజారత్నం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సభకు స్పెషల్ ఆఫీసర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని రెండవ వార్డులో ఇళ్ల మధ్యన పిచ్చి మొక్కలను తొలగించాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. గ్రామాలలో నెలకొన్న సమస్యల పట్ల తక్షణమే స్పందించి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని, ఆయన ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులను కోరారు. గ్రామంలోని ప్రధాన రహదారులతో పాటు వీధులలో కూడా పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలన్నారు. మురుగు కాలువల నిర్వహణ ఎప్పటికప్పుడు కొనసాగాలన్నారు. తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు గైకొనాలని సూచించారు. హరితహరంలో నాటిన మొక్కలకు నీరుపోసి పెంచా లని ఆయన కోరారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను, ఫిర్యాదులను తీసుకొని వాటి పరిష్కారానికి స్పెషల్ ఆఫీసర్ల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు ముగిసింది అని అనుకోకుండా ప్రతిరోజుయధావిధిగారోజువారి కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా చేయాలన్నారు. ప్రత్యేక అధికారులు తప్పనిసరిగా గ్రామాలను సందర్శించి సమస్యలను గుర్తించాలన్నారు. రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకొని తాగునీటిని వృధా పోకుండా తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. గ్రామాలలో పర్యటించి తాగునీటి పైపులకు నల్లాలు బిగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కట్టాఅనంతరెడ్డి,శేఖర్‌గౌడ్,పంచాయతీ కార్యదర్శి రాజారత్నం, అంగన్‌వాడి కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక నిపుణులు తమ నైపుణ్యం పెంచుకోవాలి

● మారుతున్న కాలానికి అనుగుణంగా ఎన్నికల్లో సాంకేతికత పెరిగింది ● వనపర్తి కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్

వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త: పార్లమెంట్ ఎన్నికలను పారదర్శంగా,పకడ్బందీగా నిర్వహించేందుకు జిల్లాలోని సాంకేతిక నిపుణులు తమ నైపుణ్యం పెంచుకోవడమే కాకుండా అనుమానాలు నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సూచించారు.గురువారం మధ్యాహ్నం న్యూఢిల్లీ నుండి కేంద్ర ఎన్నికల కమిషన్ సాంకేతిక నిపుణులతో జిల్లాలోని రిటర్నింగ్ అధికారి,సహాయ రిటర్నింగ్ అధికారి,సాంకేతిక సిబ్బందికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ ఇచ్చారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇచ్చిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఎన్నికల్లో సాంకేతికత మరింత పెరిగిందన్నారు.పారదర్శకత కొరకుసివిజిల్ యాప్‌నిర్వహణ,ఈ. ఎస్.ఎం.ఎస్ వంటి యాప్ లతో పాటు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్,సువిధ ద్వారా పారదర్శక నిర్వహణ కోసం ఆన్లైన్‌ద్వారా అమలు చేయటం, పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.ఇఎస్ఎంఎస్,ఎలక్షన్ సీజరే మేనేజ్మెంట్ సిస్టమ్ యాప్‌ను ప్రవేశపెట్టినట్లు తెలిపారు.దీనివల్ల సీజర్ విషయాలు రిపీట్ కాకుండా ఉండటానికిదోహద పడుతుందన్నారు.సి విజిల్,ఎంకోర్, సువిధా వంటి యాప్‌లపై సాంకేతిక సిబ్బందికి,రిటర్నింగ్ అధికారి సహాయ రిటర్నింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చి అనుమానాల నివృత్తి చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్,సర్వెలియన్ టీం ద్వారా సీజ్ చేసిన సీజింగ్ అమౌంట్ ను క్లీయర్ చేయటం,ఫిర్యాదులు మళ్ళీ మళ్ళీ రిపీట్ కాకుండా యాప్ ను ఆదునికరించటం జరిగింది.

నిపుణులు ఇస్తున్న శిక్షణ ను జిల్లాలోని సాంకే తిక సిబ్బంది క్షుణ్ణంగా ఆకళింపు చేసుకొని పార్లమెంట్ ఎన్నికలను పక డ్బందీగా నిర్వహించాలని సూచించారు.న్యూ ఢిల్లీ నుండి సంతోష్ పోతా రియా సౌరబ్ రాయ్ అన్లైన్ ద్వారా శిక్షణ ఇచ్చారు.

విద్యార్థులతో మాట్లాడుతున్నజిల్లా విద్యాధికారి గోవిందరాజు

పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఈఓ

గోపాలపేట,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త: సమయం చాలా కీలకమైంది పరీక్షలు కొద్ది రోజుల్లో వ్యవధి ఉందని జిల్లా విద్యాధికారి గోవిందరాజు అన్నారు. గురువారం గోపాలపేట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి గోవిందరాజు ఆకస్మిక తనిఖీ చేశారు.పాఠశాల అన్ని గదులను పరిశీలించారు.విద్యార్థులతో కలిసి మాట్లాడారు.మీరంతా చదువు కోవడానికి కొద్దిగా సమయం మాత్రమే ఉందని బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలన్నారు.అనంతరంరికార్డులను పరిశీలించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. తప్పకుండా సమయపాలన పాటించాలని ప్రతి సబ్జెక్టు పూర్తి అయ్యేలా చూడాలన్నారు.ముఖ్యంగాపదవ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాసులు నిర్వహించాలని చెప్పారు.స్పెషల్ క్లాసుల్లో విద్యార్థులకు స్నాక్స్ తప్ప కుండా ఏర్పాటుచేయాలనిఉపాధ్యాయులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమాకాంత్ ఉపాధ్యాయులు సిఆర్‌పి చంద్రశేఖర్ ఉన్నారు.

పెరటి తోటల పెంపకంపై అవగాహన

పెద్దమందడి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ఉద్యాన కళాశాల విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం యూనిట్ 2 నాల్గవరోజు కార్యక్రమంలో భాగగా వెల్టూరు గ్రామంలో రైతు శ్రీకాంత్ శర్మ ఇంటి ఆవరణలో పెరటి తోట ఏర్పాటు చేస్తూ విద్యార్థులు పెరటి తోట ఏర్పాటు చేసుకొను విధానం, పెరటితోట పెంపకంలో మెళకువలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. పెరటి తోటలో తీగ జాతి కూరగాయలు , ఆకుకూరలతో పాటు వంగ, మిరప, బెండ విత్తనాలు నాటారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ విద్య మాట్లాడుతూ పెరటి తోట వల్ల ఎటువంటి రసాయన అవశేశాలు లేని శుభ్రమైన తాజా కూరగాయలు మనకు లభిస్తాయని, కూరగాయలు బయట కొనుగోలు చేయడానికి అయ్యే ఖర్చు కూడా ఆదా చేయొచ్చని గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిక చేసిన రైతులకు విత్తనాల కిట్లను పంపిణీ చేశారు.

పాలెం వెంకన్నకు ఆభరణాలు బహూకరణ

స్వామివారికి ఆభరణాలు సమర్పిస్తున్న భక్తులు

బిజినపల్లి,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: పాలెం శ్రీ అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామికి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రిటైర్డ్ ప్రిన్సిపాల్ పి. కృష్ణగౌడ్ మంజుల దంపతులు స్వామి వారికి ఆభరణలను బహూకరించారు. స్వామివారికి బంగారు పూత పూసిన అభయహస్తం, వామహస్తం ఆలయ ఈఓ రంగారావుకు అందించారు. ఆలయ ప్రధాన అర్చకులు కొరవి రామానుజాచార్యుల సమర్పించిన అభయహస్తం, వామహస్తాలకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి స్వీకరించారు. స్వామివారిని కోరిన కోరికలు తీరిన సందర్భంగా కుటుంబ సభ్యులు డా. శరత్‌చంద్రగౌడ్, శ్రీహితలు మొక్కులు, ముడుపులు సమర్పిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్ మోహన్‌బాబు, గాడి సురెందర్, రాఘవేందర్‌గౌడ్, శివ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర ఆలయంలో చోరీకి యత్నం

ఆలయంలో హుండీని పరిశీలిస్తున్న పోలీసులు

కొత్తకోట,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త: కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామ శివారు సమీపంలో,ఉన్న ఆది శిలా క్షేత్రం వెంకటగిరి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి యత్నించిన సంఘటన బుధవారం రాత్రి జరిగింది.ఎస్సై మంజునాథ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ఆలయంలో గుర్తు తెలియని దుండగులు చొరబడి గుడిలోని హుండీని పడలగొట్టె ప్రయత్నం చేశారు.హుండీ తలుపులను పగలగొట్టేందుకు యత్నించి,విఫలం చెందిన దొంగలు అక్కడనుండి పరారయ్యారు.గురువారం ఉదయం ఆలయానికి వచ్చిన వేదాంతం సింగరాచారి హుండీ స్థలాన్ని పరిశీలించి పోలీసులకు సమాచారం అందించారు.దీనితో హుటాహుటిన సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని పరిశీలించారు.క్లూస్ టీంతో దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై మంజునాథరెడ్డి తెలిపారు.వేదాంతం సింగరాచారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుర్తు తెలియని దొంగల పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రుణంపేరుతో సైబర్ మోసం

బిజినేపల్లి,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: ఇటీవల కాలంలో రోజుకో రకం సైబర్ మోసాలు వెలుగు చూస్తున్నాయి. సులభంగా డబ్బు సంపాదించేందుకు కొందరు కేటుగాళ్లు మోసాల బాటపట్టారు. మాయ మాటలతో అమాయకులను నమ్మించి అందిన కాడికి దోచుకుంటున్నారు. లట్టుపల్లి గ్రామానికి చెందిన జంగం రాజుకు తెలియని నంబర్ల నుంచి ఫోన్‌కాల్స్ చేసి నాలుగులక్షల రుణాన్ని ఇప్పిస్తామని మాయమాటలు చెప్పారు. రుణం ఇచ్చేందుకు ప్రాసెసింగ్ ఫీజుగా రూ.44100 కేటుగాళ్లు మాయ మాటలతో తమ అకౌంట్ ఖాతాలో వేయించుకున్నారు. ఇంకా 10 వేల రూపాయలు తమఖాతాలో జమచేయాలనిచెప్పడంతోరాజు అను మానం తోస్థానిక పోలీసులను ఆశ్రయించారు.రాజు ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుగుతున్నట్లు ఎస్సై గోపాల్‌నాయక్ తెలిపారు.

సబ్సిడిపై పశుగ్రాస కత్తిరింపు చాప్ కట్టర్ల యంత్రాలు

ఇటిక్యాల,ఫిబ్రవరి 15 ప్రభాతవార్త : మండల పరిధిలోని పాడి పశువుల రైతులు ప్రభుత్వం సబ్సిడిపై అందిస్తున్న చిన్నగా కత్తిరించే చాప్ కట్టర్ల యంత్రాలు సబ్సిడిపై కావాలనుకునే రైతులు ఈనెల 19వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని మండల పశువైద్య డా.భువనేశ్వరి తెలిపారు. మొత్తం11 చాప్ కట్టర్లు అందుబాటులో సబ్సిడిపై ఉన్నాయని అందులో 2 హెచ్‌పి బ్లేడులు గల యంత్రం 39 వేలు కాగా 8 వేల సబ్సిడి పోను 31 వేలు చెల్లించాలని, అలాగే 3 హెచ్‌పి 3 బ్లేడులు గల సింగల్ ఫేస్ మోటార్ కలిగిన యంత్రం 46 వేలు కాగా 10 వేల సబ్సిడి పోరు రూ. 36 వేలు చెల్లించాలని అదేవిధంగా హెచ్‌పి మూడు బ్లేడులు గల యంత్రం త్రీ ఫేస్ మోటార్ యంత్రం 48 వేలు కాగా 10 సబ్సిడి పోను 38 వేల రూపాయలు చెల్లించిపై యంత్రాలు రైతులు పొందవచ్చని పశుగ్రాసం కత్తిరించే యంత్రాలు కావాలనుకునే రైతులు ఈనెల 19వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని పూర్తివివరాల కొరకు కార్యాలయంలో సంప్రదించవచ్చని మండల పశువైద్య డా. భువనేశ్వరి రైతులకు సూచించారు.

నూతన ఎంపీడీవోగా మహమ్మద్ అజార్ మోహియుద్దీన్

**ఇటిక్యాల ఫిబ్రవరి 15 ప్రభాతవ

పుల్వామ అమరవీరులకు నివాళులర్పిస్తున్న దృశ్యం

పుల్వామ అమరవీరులకు ఘన నివాళులు

మనూర్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: మండలంలోని రాయిపల్లిలో పుల్వామ అమరవీరులకు భవిష్య భారత్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఘనంగా నివాళులర్పించారు. గ్రామంలోని శిక్షణ కేంద్రం నుంచి బస్టాండ్ వరకు శాంతియత కొవ్వొత్తుల ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ బాధ్యులు మాట్లాడుతూ 2019 ఫిబ్రవరి 14న జరిగిన ఉగ్రదాడిలో అమరులైన జవాన్లను స్మరిస్తూ నివాళులు అర్పించామన్నారు. అమరుల సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో సంస్థ కో-ఆర్డినేటర్ జహంగీర్, పవన్, అసద్, శిక్షణ పొందుతున్న అభ్యర్థులు, గ్రామ యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని కంకర మిషన్లపై చర్యలు తీసుకోవాలి

కంకరమిషన్లను తొలగించాలని అధికారికి ఫిర్యాదు చేస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేశ్వర్

సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: నిబంధనలు పాటించని కంకర మిషన్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమ్ ఆద్మి పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎం.రాజేశ్వర్ డిమాండ్ చేశారు. గురువారం సంగారెడ్డిలోని కలెక్టర్ కార్యాలయంలో ఏఓ కుమినికి ఆయన వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ జిల్లాలోని హత్నూరలో నిర్వహిస్తున్న కంకర క్రషర్ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్నదన్నారు. సర్వే నంబర్ 116లో ప్రభుత్వం కేటాయించిన భూమి కంటే అధికంగా తవ్వకాలు చేశారిన విచారం వ్యక్తం చేశారు. కనీస లోతు కంటే అధికంగా లోతులో తవ్వకాలు చేశారని గుర్తు చేశారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ నిబంధనలకు నీళ్లొదిలిన అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో సైతం ఫిర్యాదు చేశామని అయినా అధికారులు తగు చర్యలు తీసుకోలేని విచారం వ్యక్తం చేశారు.

కక్కరవాడ గ్రామ తాజా మాజీ సర్పంచ్‌కు సన్మానం

కక్కరవాడ తాజీ మాజీ సర్పంచ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ఝరాసంగం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: మండలంలోని కక్కరవాడ గ్రామంలో పంచాయితీ తాజా మాజీ సర్పంచ్, వార్డుసభ్యులను గురువారం ఘనంగా సన్మానించారు. తాజా మాజీ సర్పంచ్ మోహన్‌రెడ్డి సేవలను ఈ సందర్భంగా గ్రామస్థులతో పాటు పంచాయతీ ప్రత్యేక అధికారి వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి ఆనందం కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నర్సింలు, గోపాల్‌రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ శశికాంత్, శ్రీకాంత్‌రెడ్డి, రజాక్, నవీన్, పంచాయితీ కార్మికులు నర్సింలు, ఏవన్ పాల్గొన్నారు.

సేవాలాల్ ఆలయ అభివృద్ధికి కృషి : మాజీ ఎమ్మెల్యే

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు

పాపన్నపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: సేవాలాల్ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు అన్నారు. గురువారం సంత్ సేవాలాల్ మహారాజన 285వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకల్లో హన్మంత్‌రావు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హన్మంత్‌రావు మాట్లాడుతూ సేవాలాల్ ఆశయాలు గొప్పవని కొనియాడారు. ఆలయం వద్ద సిసి రోడ్డు నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి పనుల కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో న్యాల్‌కల్ మండలం ముంగి గ్రామంలోని ఆదిలక్ష్మి ఆశ్రమ పీఠాధిపతి దేవగిరి మహారాజ్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు గౌస్, నాయకులు ప్రశాంత్‌రెడ్డి, నరేందర్‌గౌడ్, బాపురెడ్డి, జీవన్‌రెడ్డి, కిష్టయ్య, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిరంతర కృషితోనే విజయాలు సాధ్యం

కిక్ బాక్సింలో మెడల్ సాధించి విద్యార్థిని అభినందిస్తున్న వైస్ చైర్మన్, ప్రిన్సిపాల్

సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: నిరంతర కృషితోనే విజయాలు సాధ్యమని ఎమ్మెన్నార్ ఎడ్యుకేషన్ ట్రస్టు వైస్ చైర్మన్ రవివర్మ, ప్రిన్సిపాల్ నాగజ్యోతి అన్నారు. మండలంలోని ఫసల్‌వాది గ్రామ శివారులోగల ఎంఎన్ఆర్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న ఎం నిఖిల్ ఇటీవల ఢిల్లీలో నిర్వహించిన కిక్ బాక్సింగ్ ఇంటర్నేషనల్ ఓపెన్ ఛాంపియన్ షిప్ అండర్ 16 విభాగం, 32 కేజిల పోటీల్లో పాల్గొని పాయింట్ ఫైట్,కిక్ లైట్ విభాగాలు రెండు సిల్వర్ మెడల్స్ సాధించినట్లు వైస్ చైర్మన్ రవి వర్మ, ప్రిన్సిపాల్ నాగజ్యోతిలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రతిభ చాటిన క్రీడాకారుడు ఎం నిఖిల్‌ను సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు కార్పొరేటర్ చేయూత

సంగారెడ్డి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: ఈ నెల 16 నుంచి 19వ తేదీ వరకు సూర్యపేట జిల్లా చింతలపాలెంల జరిగే 33వ సబ్‌జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన సంగారెడ్డి జిల్లా క్రీడాకారులకు రామంచంద్రాపురం డివిజన్ భారతీ నగర్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి తన వంతు సహకారం అందించారు. క్రీడాకారులకు తన స్వంత నిధులతో టి షార్టులు, షూలు బహుకరించారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను కార్పోరేటర్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో సర్కిల్ అధ్యక్షులు పరమేష్ యాదవ్, జిల్లా కబడ్డి అసోసియేషన్ అధ్యక్షులు ముక్తార్ జానీ, మాజీ అధ్యక్షులు ఎల్లయ్య, నారాయణ గౌడ్, రాకేష్, శ్యామ్ పాల్గొన్నారు.

జహీరాబాద్‌లో మాట్లాడుతున్న గోవింద్ మహారాజ్

మనూర్ హాస్టల్‌లో విద్యార్థులు...

ముంగి తండాలో బిజెపి నేతలు...

కంగ్టి మండలంలో శ్యామ్‌రావుమహారాజ్ ఆధ్వర్యంలో

ఖేడ్‌లో...

ఝరాసంగంలో బంజరా భవలో...



ఉమ్మడి వెల్దుర్తి మండలంలో...

కొల్చారం మండలంలో...

ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు

సంగారెడ్డి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: బంజారాల ఆరాధ్యదైవం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను గురువారం జహీరాబాద్ పట్టణంలో బంజారాలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని బంజారా భవన్‌లో జండావిష్కరణ, మమాభోగ్ బండార్ పూజలు నిర్వహించారు. భవాని మందిరం వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో డిసిసిబి మాజీ చైర్మన్, బిజెపి నాయకులు ఎం జైపాల్‌రెడ్డి పాల్గొని గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని భవాని మందిరం నుంచి జాతీయ రహదారి మీదుగా తహసీల్దార్ కార్యాలయం, బస్టాండ్, హౌజింగ్ బోర్డు కాలనీలోని బంజార భవన్ వరకు గిరిజనులు నృత్యాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బంజారా భవన్‌లో ఉత్సవ కమిటీ అధ్యక్షులు ప్రేమ్‌సింగ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వక్తలు సేవాలాల్ సమాజ ఉద్ధరణకు చేసిన త్యాగాలను కొనియాడారు. కార్యక్రమంలో గోవిందమహారాజ్, మాజీ జడ్పీటిసిసభ్యులు కిషన్‌రావుపవార్, టిబేస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తులసీ రాంరాథోడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ చవాన్, డివిజన్ అధ్యక్షులు తుకారామ్ చవాన్, గౌరవ అధ్యక్షులు హీరురాథోడ్, మాజీ సర్పంచ్‌లు కేసు సింగ్‌రాథోడ్, శంకర్‌పవార్, ఉమేష్‌లాల్ రాథోడ్, గోపాల్ భానోత్, కిషన్, గోపాల్‌జాదవ్, సేవాలాల్ బంజారా సొసైటీ అధ్యక్షులు మోతిరామ్ రాథోడ్, ఎఐబిఎస్ఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ పవార్, బంజారా నాయకులు పాండు రాథోడ్, రామ్ నాయక్, ఎంఈఓలు మారుతి, శ్రీనివాస్, జైసింగ్ చవాన్, దేవి సింగ్ రాథోడ్, హీరా లాల్ చవాన్ సంజయ్ పవార్, ప్రేమ్‌సింగ్, రాజు, జిఎస్ఎస్ రఘునాథ్, రవీందర్ చవాన్, రాజు పవార్, రవి రాథోడ్, ఎస్‌టి సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్, రాజు భానోత్, భీమ్‌రావు, భిక్కునాయక్, పాండు పాల్గొన్నారు.

మనూర్ హాస్టల్‌లో...

మనూర్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని మనూర్ సాంఘీక సంక్షేమ హాస్టల్‌లో గురువారం సేవలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. సేవలాల్ మహారాజ్ చిత్రపటానికి హాస్టల్ వార్డెన్ రాజిరెడ్డి పూజలు నిర్వహించి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ముంగి తండాలో...

న్యాల్‌కల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: మండలంలోని మంగి తండాలో గురువారం గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సద్గురు సేవాలాల్‌మహారాజ్ జయంతిని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరుపుకున్నారు. బిజెపి మండల అధ్యక్షులు ఓంకార్ యాదవ్ ఆధ్వర్యంలో ఆలయంలోని సేవాలాల్ విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు ఎస్‌వి నాయక్, రాహుల్, సక్కు లాల్, శివాజీ రాథోడ్, విష్ణు పాల్గొన్నారు.

కంగ్టి మండలంలో...

కంగ్టి, పిబ్రవరి 15 ప్రభాతవార్త: మండలంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని గిరిజనులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఆయా తండాల్లోని గుడి మందిరాల వద్ద బోగ్‌భండర్ నిర్వహించి భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన పెద్దలు మాట్లాడుతూ ప్రతి గిరిజనులు సంత్ సేవాలాల్ మహారాజ్ అడుగుజాడల్లో నడుచుకోవాలని సూచించారు. కాగా గిరిజన యువతీ యువకులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ముకుందనాయక్ తండా, రాజారామ్ తండా, రామ్ సింగ్ తండా, జీర్గి తండా, బీంరా తండా, సాద తండా, గిరిజనులు ఆయా తండాలవాసులు పాల్గొన్నారు.

ఖేడ్‌లో...

సంగారెడ్డి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: నారాయణఖేడ్ పట్టణంలోని ఎమ్మెల్యే డాక్టరు పి.సంజీవరెడ్డి నివాసంలో సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బోగ్‌భండార్ కార్యక్రమం నిర్వహించారు. నారాయణఖేడ్ మండలపరిధిలోని ఆయా గిరిజన తండాల్లో జయంతి వేడుకలను ఘనంగా జరుకున్నారు. గురువారం నారాయణఖేడ్‌లో డీసీసీ జనరల్ సెక్రటరీ పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం గిరిజన సోదరులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, రాంచందర్‌చౌహాన్, గిరిధర్‌చౌహాన్, సర్దార్, గోవింద్ నాయక్, కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఝరాసంగంలో...

ఝరాసంగం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: మండల కేంద్రంతోపాటు ఆయా తండాల్లో గురువారం గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు. మండల స్థాయిలో బంజార భవన్‌ను నిర్మించాలని ఎంపిపి అధ్యక్షులు, తహసీల్దార్‌లను గిరిజనులు వనతి చేశారు. కార్యక్రమంలో చలేపల్లి తండా సుధాకర్ జాదవ్, ప్రేమ్‌సింగ్, శివాజీ రాథోడ్, వనంలపిలన తండా సుభాష్ భానోత్, అఖిల్ రాథోడ్, గణేశ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి వెల్దుర్తి మండలంలో...

వెల్దుర్తి, ఫిబ్రవరి15 ప్రభాతవార్త: ఉమ్మడి వెల్దుర్తి మండలంలో గురువారం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాసాయిపేట మండలంలోని రామాంతాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం తండాలో నూతనంగా నిర్మించి దేవాలయంలో సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్టను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం గ్రామంలో భారీ శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ మురళీ యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కొల్చారం మండలంలో...

కొల్చారం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: సమాజ శ్రేయస్సు కోసం శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్ చూపించిన మార్గం ఆదర్శనీయమని జెడ్పీటీసీ ముత్యంగారి మేఘామలసంతోష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వరిగుంతం వరిగుంతం గ్రామంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ 285వ జయంతి ఉత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నారు. వరిగుంతం గ్రామంలో సేవాలాల్ 285వ జయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేఘమాల సంతోష్ మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్, భవాని మాతల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కొల్చారం మండల వ్యాప్తంగా గురువారం సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలను వివిధ తండాలలో ఘనంగా నిర్వహించారు.

రైస్‌మిల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే

కొల్చారం, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: రైతులసంక్షేమానికి తోడ్పడుతూ లక్ష్మీ వెంకటేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ దిన దిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నట్లు నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునితా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని కోనాపూర్ సమీపంలో లక్ష్మీ వెంకటేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లును నర్సాపూర్ ఎమ్మెల్యే వాటికి సునితా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి రైస్‌మిల్లు యజమాని మన్సాన్పల్లి వెంకటేశం గుప్తాతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసర ప్రాంత రైతులు లక్ష్మీవెంకటేశ్వర ఆగ్రో ఇండస్ట్రీస్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలను రైస్‌మిల్లు యజమాని వెంకటేశంగుప్తా, సంగమేశ్వర్, వేణుగోపాల్, రాము, విష్ణువర్ధన్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీటీసీ మేఘమాల సంతోష్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్ గుప్త, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు కోనాపూర్ సంతోష్‌రావు, మాజీ జెడ్పీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, వై. మాందాపూర్ మాజీ సర్పంచి విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ సర్పంచి కన్నారం రమేష్, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రథోత్సవం..

వెల్దుర్తి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: మండల పరిధిలోని బస్వాపూర్ వద్ద వెలసిన శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయంలో గత రెండు రోజులుగా వార్షికోత్సవ వేడుకలను భక్తులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురువారం ఉదయం రథోత్సవం సందర్భంగా భక్తులు భారీగా పాల్గొన్నారు. రథోత్సవంలో పాల్గొన్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో ఆలయ ప్రాంగణమంతా శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి నామస్మరణతో మార్మోగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఎన్‌డీవై కాలనీలో బోరు వేయించిన ఎమ్మెల్యే రోహిత్

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: రానున్న వేసవి కాలంలో నీటి సమస్య నెలకొనకుండా పట్టణంలోని ఎన్‌డీవై కాలనీలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఎంఎస్ఎస్‌వో ఆధ్వర్యంలో గురువారం బోరు వేయించారు. ఈ సందర్భంగా కాలనీ డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షులు వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ కాలనీలో నీటి సమస్య లేకుండా ముందస్తుగా బోరు వేయించిన ఎమ్మెల్యే రోహిత్‌కు, ఎంఎస్ఎస్‌వో సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంఎస్ఎస్‌వో ఆధ్వర్యంలో బోరే వేయించడం పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డెవలప్‌మెంట్ కమిటీ ప్రధాన కార్యదర్శి సంపత్ రణదివే, ఉపాధ్యక్షులు నవీన్‌గౌడ్, రాజయ్య, గోపాల్, కోశాధికారి భూపతిగౌడ్, కమిటీ సభ్యులతో తొడంగుల మాణిక్యం, దత్తాత్రేయ కులకర్ణి, నర్సింహారావు, మురళి, సంతోష్, వినయ్, ప్రభాకర్‌రెడ్డి, బేతయ్య, సాయి, హిత, రమాదేవి, ప్రేమ్ ఉమార్, అన్నసాగర్, సాయికుమార్ పాల్గొన్నారు.

ములుగు నూతన ఎంపిడిఓగా వెంకట శ్రీరామకృష్ణశర్మ

ములుగు, ఫిబ్రవరి 15 (ప్రభాతవార్త):

ములుగు ఎంపిడిఓగా విధులు నిర్వహించిన వెంకటేశ్వరరెడ్డి బదిలీపై మెదక్ జిల్లా తూప్రాన్ మండలానికి బదిలీ కావడంతో నల్లగొండ జిల్లా దేవరకొండ మండలంలో ఎంపిడిఓగా పనిచేసిన వెంకటశ్రీరామకృష్ణశర్మ బదిలీపై ములుగు మండలానికి వచ్చారు.గురువారం ములుగు ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించిన వెంకట శ్రీరామకృష్ణశర్మను స్థానిక కెబిఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొన్యాల బాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ఎంపిడిఓ మాట్లాడుతూ మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ నరసింహారావు, రామచందర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపిడిఓ వెంకట శ్రీరామకృష్ణ శర్మను సన్మానిస్తున్న కొన్యాల బాల్‌రెడ్డి

సేవాలాల్ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మైనంపల్లి హన్మంతరావు

ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు...

నిజాంపేట, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త : నిజాంపేట మండల వ్యాప్తంగా గురువారం సేవాలాల్ 285వ జయంతి వేడుకలను గిరిజనులు ఘనంగా నిర్వహించుకున్నారు. మండల వ్యాప్తంగా అన్ని తండాలలోని గిరిజనులు కలిసి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. జడ్చర్ల తండాలో గల సేవాలాల్ మహారాజ్ ఆలయాన్ని మెదక్ మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులు ఆయనకు శాలువా కప్పి సత్కరించారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యే హనుమంత రావు మాట్లాడుతూ తన ఊపిరి ఉన్నంతవరకు ప్రజాసేవయే తన బాధ్యతని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి సుప్రభాతరావు, జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, విప్లవకుమార్, నసీరుద్దీన్, మారుతి, వినోద్‌కుమార్, సేనాపతి, రమేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న గిరిజనుల సంప్రదాయ నృత్యాలు...

అల్లాదుర్గం ఐబి చౌరస్తా వద్ద గిరిజనులు నృత్యాలు చేస్తున్న దృశ్యం

అల్లాదుర్గం, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: మండలంలో గురువారం సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలను గిరిజనులు సాంప్రదాయబద్ధంగా జరుపుకున్నారు. సేవాలాల్ మహారాజ్, జగదంబా మాత ఆలయాల్లో భోగ్ భండార్ కార్యక్రమం నిర్వహించారు. సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించడంతోపాటు వేడుకలను అధికారికంగా ప్రభుత్వం నిర్వహించడంపట్ల గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డీజే పాటలపై గిరిజనులు నృత్యాలు చేస్తూ జయంతి ఉత్సవాలను ఆనందోత్సవాలతో, భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అన్నదానం నిర్వహించారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

పెద్దశంకరంపేట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త: మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై విద్యా బోధన చేశారు. ఈ కార్యక్రమంలో డీఈవోగా యాదగిరి, ఎంఈవోగా అజయ్, ఉపాధ్యాయులుగా మురారి, సాయి,నరసింహాగౌడ్, సుస్మిత, శివలీల, మమత, సౌమ్యలు వ్యవహరించారు. ప్రధానోపాధ్యాయులు ఎన్.ప్రసూన, ఉపాధ్యాయులు శేఖర్ గౌడ్, శ్రీనివాస్, పాండురంగం, కిషోర్‌లు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

స్వయం పరిపాలన దినోత్సవ దృశ్యం

విద్యావ్యాప్తికి ఆదర్శ విద్యాలయం కృషి అమోఘం

-రాష్ట్ర మార్కెటింగ్ అడిషనల్ డైరెక్టర్ రవికుమార్

జహీరాబాద్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: విద్యావ్యాప్తికి ఆదర్శపాఠశాల కృషి అమోఘమని రాష్ట్ర మార్కెటింగ్ అడిషనల్ డైరెక్టర్ పి రవికుమార్ అన్నారు. పట్టణంలో గ్రీన్ ఆండ్‌సీడ్ మార్కెంట్ అసోసియేషన్ తరఫున ఆదర్శ విద్యాలయం పేరుతో విద్యాసంస్థను ఏర్పాటు చేసి జహీరాబాద్ ప్రాంతంలో విద్యావ్యాప్తికి పాఠశాల కృషి ఎనలేనిదన్నారు. బుధవారం రాత్రి పట్టణంలోని ఆదర్శవిద్యాలయం స్థాపించి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గోల్డెన్ జుబ్లి సెలబ్రేషన్స్ జరుపుకున్నారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ జహీరాబాద్ పట్టణంలో 1974లో పాఠశాలను అద్దె గదుల్లో స్థాపించి నేడు సొంత భవనాల్లో విద్యను అందిస్తున్నారని గుర్తు చేశారు. పట్టణంలోకి కొందరు వ్యాపారులు నాడు ప్రారంభించిన పాఠశాలలో ఎందరో విద్యావంతులుగా మారి మంచి పొజీషన్‌లో ఉన్నారన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు నిర్వహించి సంస్కృతిక కార్యక్రమాలు సభికులను ఆకట్టుకున్నాయి. పాఠశాల కమిటి సభ్యులందరికి కమిటి అధ్యక్షులు కల్వ చంద్రశేఖర్ శాలువాలతో సత్కరించి మెమొంటోలను బహుకరించారు. కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకుల, ది గ్రేన్ ఆండ్ సీడ్ మర్చంట్ కమిటి సభ్యులు, పూర్వ కమిటి సభ్యులు, ప్రిన్సిపాల్ పద్మావతిరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్‌చార్జిగా మూలిగ మల్లికార్జున్

సంగారెడ్డి, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త: జహీరాబాద్ అసెంబ్లి యూత్ కాంగ్రెస్ ఇంచార్జిగా మూల్గి మల్లికార్జున్‌ను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ స్థానంపై కాంగ్రెస్ జండా రెపరెపలాడేలా కృషి సల్పుతానన్నారు. తనపై నమ్మకంగా అసెంబ్లి బాధ్యతలు అప్పగించిన యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బివి శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షులు శివసేనరెడ్డి, రాష్ట్ర ఇంచార్జి సురభి దివేది, నేషనల్ కో-ఆర్డినేటర్ మహేష్ దేశ్‌ముఖ్, పార్లమెంట్ నాయకులు ఉజ్వల్‌రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ జెట్టి గీతారెడ్